అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మంత్రి సీదిరి

విశాలాంధ్ర-మందస: కుల, మత రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యమని రాష్ట్ర మత్స్య, పశుసంవర్థక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం కొండలోగాం, టంగరపుట్టి సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టులోగాం గిరిజన సంక్షేమ సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. టంగరపుట్టి పంచాయతీ రాయికోల గ్రామంలో 40 లక్షల రూపాయలతో నిర్మించిన సామాజిక భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రజల సమస్యలు వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం కొండలోగాంలో పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి డొక్కరి దానయ్య, జెడ్పిటిసి సవర చంద్రమ్మ, తహశీల్దార్ పాపారావు, ఎంపిడివో తిరుమలరావు, వైస్ ఎంపిపిలు సీర ప్రసాద్, కె.ఆదినారాయణలు పాల్గొన్నారు.

2500 మందితో పని జరిగేలా చూడండి

ఉపాధి హామీ ఏపీఓ రవి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: 2023 జనవరి నుండి ప్రతిరోజు రోజుకు 2500 మంది చెప్పిన వేతనదారులు ఉపాధి హామీ పథకంలో పని చేసేలా చర్యలు చేపట్టాలని ఉపాధి హామీ ఎపిఓ రవి ఈసీ ఆదినారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోగల ఉపాధి హామీ కార్యాలయంలో సిబ్బందితో జరిగిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలను సంరక్షణ చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ పథకంలో భాగంగా నాటిన ఎవెన్యూ, హార్టికల్చర్ ద్వారా నాటిన మొక్కలకు సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జాబ్ కార్డు ఉండి ఏదైనా సమస్య ఏర్పడితే క్షేత్ర సహాయకులను సంప్రదించాలని, పని కోరిన ప్రతిఒక్కరూ పనికి హాజరు కావాలన్నారు. సమావేశంలో అనేక అంశాలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. ఈ సమావేశంలో వారితోపాటుగా ఉపాధి సిబ్బంది తదితరులున్నారు.

క్యాలెండరు ఆవిష్కరణ

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం శివాజీనగర్‌లో గల శ్రీషిరిడిసాయి ఆలయంలో బుధవారం సాయి నాథుని క్యాలెండరును ప్రముఖ వైద్యులు టి.బాలక్రిష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవడంలో ట్రస్టు చైర్మన్ దువ్వాడ శ్రీధర్ ముందుంటారని అన్నారు. నూతన ఏడాదిలో అంతా మంచి జరగాలని కోరారు. అనంతరం సీనియర్ సిటిజన్లులను, జంట పట్టణాలకు చెందిన జర్నలిస్టులను సత్కరించారు. కార్యక్రమంలో దువ్వాడ శ్రీకాంత్, దువ్వాడ శ్రీధర్, అన్నాజీరావు, మల్లా కామేశ్వరరావు, మల్లా భాస్కరరావు, హేమాచలం, నవీన్, తిరునగరి శ్రీనివాసరావు, కంచరాన జగన్, కొంచాడ మన్మధ, పెంట విష్ణు, బెల్లాల నారాయణరావు, డొక్కరి రాజారావులు పాల్గొన్నారు.

'పద్మావతి'లో జాబ్ మేళా

32 మంది ఎంపిక

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో బుధవారం జాబ్ మేళా నిర్వహించారు. దివిస్, ఆర్.బి.ఎల్ తదితర ఫార్మా కంపెనీలు నిర్వహించిన ఈ మేళాలో సుమారు 32మంది విధ్యార్థులు ఎంపికైనారు. వీరికి రెండు నెలలు పాటు శిక్షణ అందించి, ఆయా కంపెనీల్లో నియమిస్తారు. ఈ నియామక పరీక్షలకు మొత్తం కళాశాల నుండి 76మంది హాజరయ్యారు. అనంతరం కళాశాల డైరక్టర్, సి.హెచ్. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కళాశాలలో నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాను విధ్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జెమోసోకు 11 మంది ఐతమ్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-టెక్కలి : ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో 2023 విద్యాసంవత్సరం బిటెక్ కోర్సు పూర్తి చేయనున్న పలు బ్రాంచీలకు చెందిన 11 మంది విద్యార్థులు హైదరాబాదుకు చెందిన జెమోసో ల్యాబ్స్ అనే కంపెనీ ఐతమ్‌లో నిర్వహించిన ప్రాంగణ ఉద్యోగ నియామకాల్లో ఎంపికైనట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు బుదవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఏడాదికి రూ.6.5 లక్షల వేతనంతో వీరంతా విధులు నిర్వహిస్తారన్నారు. జెమోసో ల్యాబ్స్ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ ఫిన్సింగ్ స్కూల్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఎం.వి.ఎస్.ఎస్ సంతోష్ కుమార్లు ప్రశంశించారు.

ప్రభుత్వ స్థలంలో 'అక్రమ' నిర్మాణాలు

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా జరుగుతున్నాయి. గతంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ, రెవెన్యూ స్థలాలను తమ వర్గీయులకు ప్రసాదాలుగా పంచిపెడితే, నేడు వైసిపి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మాణాలు చేసుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తున్నారు. పార్టీకి సేవ చేసారంటూ కొంత మంది కార్యకర్తలకు ఇలా అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి, నిర్మాణాలు చేసుకోమని చెప్పటం ఎంత వరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. స్థానిక కంబకాయ జంక్షన్ సమీపంలో వున్న జలగల చెరువు గట్టుకు ఆనుకొని, రెండు షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మాణం అవుతున్నా సంబంధిత రెవెన్యూ పంచాయితీ అధికార సిబ్బంది పట్టించుకో కుండా వ్యవహరించటం ఎంత వరకూ న్యాయమని ప్రజలంటున్నారు. నిరుపేద వర్గాలకు చెందిన కుటుంబాల వారు ఇళ్ళు నిర్మించుకుంటే, పంచాయితీ, వుడా, సుడా ప్లాన్ వుందా, లేదా అని ప్రశ్నించిన అధికారులు, నేడు కంబకాయ జంక్షన్ బి.టి.రహదారి ప్రక్కనే, ఎటువంటి ప్లాన్ లేకుండా ఒక వైసిపి కార్యకర్త నిర్మాణం చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ గురించి అధికారులు పట్టించుకోక పోవటం విచారకరం. ప్రభుత్వ, రెవెన్యూ స్థలాలు కాపాడాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఇలా తమ పార్టీకి విధేయులైన కార్యకర్తలకు అక్రమ నిర్మాణాలు చేసుకోమని సహకరించటం ఏ ప్రభుత్వ మానిఫెస్టోలో వుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత

విశాలాంధ్ర-కంచిలి : జలంత్ర కోట, గోకర్ణ పురం, బూరగాం ఉన్నత పాఠశాలలోని ఎనిమిదవ తరగతి విద్యార్థులకు బుధవారం స్థానిక ప్రజా ప్రతినిధుల చేతులమీదుగా టాబ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి ఇప్పిలి లోలాక్షి, ఎంపీపీ దేవదాస్ రెడ్డి, ఎంఈఓ శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులకు సాంకేతిక విద్యను సైతం అందుబాటులోకి తెస్తున్న ఘనత ముఖ్యమంత్రిదేనన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలో ఆర్కే పండా, చిట్టిబాబు, బీవీ రమణ, సర్పంచ్ యారడి ఆనందరావు, ఇప్పిలి కృష్ణారావు, ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గోకర్ణ పురం పాఠశాల వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాలాభిషేకం చేశారు.

పలాసలో : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ సాయికాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు బుధవారం ప్రధానోపాధ్యయులు ఈశ్వరరావులు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ ట్యాబు ద్వారా విద్యాభివృద్ధి చెందాలని, అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సోంపేటలో : మండలం పలాసపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ముఖ్యమంత్రి వైఎస్

జగన్మోహన్‌రెడ్డి పంపిణీ చేసిన ట్యాబ్‌లను జెడ్పీటిసి తడక యశోద, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు, ఎంపిటిసి పోలాకి రమణమూర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ బీన కృష్ణారావు, విద్యాకమిటీ మెంబర్ బావన వెంకటరమణ, గ్రామ కమిటీ అధ్యక్షులు పిరియా కృష్ణారావు, దున్న మోహనరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పాలతలగాంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం పాలతలగాంలో ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమంపై, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ప్రచారం నిర్వహించారు. ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. అవగాహన లోపంతో పరిపాలన జరగడం వలన రాష్ట్ర అభివృద్ధి అధోగతి పాలు అవుతుందని, మండల తెలుగుదేశం అధ్యక్షుడు జీరు భీమారావు, ప్రధాన కార్యదర్శి రెడ్డి అప్పన్న, అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

10న జిల్లా పరిషత్ బడ్జెట్ సమావేశాలు

జిల్లా పరిషత్ సిఇఓ వెంకటరామన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : జిల్లా ప్రజా పరిషత్ బడ్జెట్ సమావేశాలు 2023 జనవరి 10న జరగనున్నాయని జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి ఆర్.వెంకటరామన్ తెలిపారు. జనవరి 10వ తేది ఉదయం 11.30గం.లకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 2023-24 ఆర్థిక సం.నకు అంచనా బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం : స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-ఆమదాలవలస : క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఇందువతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆముదాలవలస క్రీడలకు పుట్టినిల్లు వంటిది అన్నారు. పలు క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చిన ఘనత నియోజకవర్గపు క్రీడాకారులదే అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఎంతోమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని చెప్పారు. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనడం వలన మరింత స్ఫూర్తి కలుగుతుందని ఆయన చెప్పారు. క్రీడాకారులకు సహకారం అందిస్తా మన్నారు. ఆముదాలవలసలో మరిన్ని పోటీలు నిర్వహించుటకు, క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించుటకు తోడ్పాటు అందిస్తామని ఆయన చెప్పారు. క్రీడలకు ప్రభుత్వం మంచి ప్రోత్సాహం అందిస్తుందని ఆయన చేశారు. ఇటీవల జగనన్న క్రీడా సంబరాలలో రాష్ట్ర స్థాయి విజేతలకు రూ.50 లక్షల నగదు బహుమతులు ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ విభాగాల్లో జగనన్న క్రీడా సంబరాలు నియోజకవర్గ స్థాయి నుండి జరిగాయని, జిల్లా స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయికి వెళ్ళారని చెప్పారు. ఈ క్రీడలు ద్వారా నియోజక వర్గస్థాయిలో ఎంతో కష్టపడిన క్రీడాకారులు రెట్టింపు ఉత్సాహంతో రాష్ట్ర స్థాయిలో కూడా గెలుపొంది జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారన్నారు. గెలుపు ఓటములు సహజ మని కానీ క్రీడా స్ఫూర్తి ముఖ్యమని ఆయన అన్నారు. గెలుపే లక్ష్యంగా క్రీడల్లో రాణించాలని ఆయన సూచించారు. క్రీడాకారులు ప్రతిభ చూపించాలి. జిల్లా కీర్తి ప్రతిష్టలను పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. క్రీడల్లో నైపుణ్యాలు పెంపొందించుకునేలా మెలకువలు నేర్చుకోవాలని హితబోధ చేశారు. ఈ కార్య క్రమంలో దుంపల శ్యామలరావు, పొన్నాడ చిన్నారావు,సనపల మోహన్ సురేష్, కూన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో జిల్లా... రాష్ట్ర స్థాయిలో ముందుండాలి

ధాన్యం సేకరణలో రైతులకు మేలు జరగాలి : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: పథకాల అమలులో జిల్లా రాష్ట్ర స్థాయిలో ముందుండాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తహసీల్దార్లకు ఉద్బోధించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రెవెన్యూ అధికారులతో రీ సర్వే, బి.హెచ్.పి పంపిణీ, మ్యూటేషన్స్ క్లెరికల్ కరెక్షన్, ఎన్.పి.ఐ హౌస్ సైట్స్, ఫేజ్-1 హౌస్ సైట్స్, కోర్టు కేసులు, ఎస్సీ వర్గాలకు శ్మశాన వాటికల కోసం భూముల గుర్తింపు, భూమిలేని నిరుపేదలకు వ్యవసాయ ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూములను అప్పగించడం, ధాన్యం సేకరణ, సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, బి.ఎం.సి.లు, ఎఎంసియులు, డిజిటల్ లైబ్రరీలు, ఎస్.డబ్ల్యూ.ఎఫ్.ఎస్.టి.పి, విలేజ్ క్లినిక్‌లు, ఎం.పి.డి.సి గోడౌన్‌లకు సంబంధించిన సైట్ సమస్యలపై, ఎ.పి సేవా పోర్టల్ సర్వీసులు, స్పందన, నీటిపన్ను, మ్యూటేషన్స్, తదితర అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్‌తో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పలు డివిజన్ స్థాయిలో సమావేశాలు నిర్వహించు కోవడం జరిగిందన్నారు. రెగ్యులర్ ఐటమ్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. శ్రీకాకుళం జిల్లా రీ సర్వేలో అగ్రగామిగా నిలిచిందని పేర్కొన్నారు. అలాగే రానున్న సంక్రాంతికి వలసలు వెళ్లినవారు చాలామంది వచ్చే అవకాశం ఉన్నందువలన ఈ.కె.వై.సి శత శాతం పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బి.హెచ్.పి.లు అన్ని మండలాల్లో శత పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండలాలవారీగా ఆయన సమీక్షించారు. 350 గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్‌పై మండలాలవారీగా సమీక్షించి ఆయా మండలాల్లో ఉన్న గ్రానైట్ యాజమాన్యాలతో సంబంధిత తహసీల్దార్లు సంప్రదించాలని, వచ్చిన స్టోన్స్ ప్లాంటేషన్ చేయాలని ఆదేశించారు. రీ సర్వేకు సంబంధించిన జిటిపై ప్రతీరోజు మండల సర్వేయర్, విఆర్‌ఓలతో తహసీల్దార్లు మాట్లాడాలని చెప్పారు. మ్యుటేషన్లను 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అర్హత గల వారు ఉన్నారని, వివిధ కారణాలతో జిల్లాలోని మండలాల్లో 11 వేల మందికి ఇళ్ల స్థల పట్టాలు జారీ చేయలేదని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులకు తక్షణమే ఇళ్ల స్థల పట్టాలు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. ధాన్యం సేకరణపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారి, సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఎంత మంది రైతులు ఉన్నదీ గుర్తించాలన్నారు. తడిగా ఉంటే ఆరబెట్టి తీసుకోవాలని చెప్పారు. విఆర్‌ఓలు ఉదయం 8 నుండి రాత్రి 9 వరకు రైస్ మిల్లులు వద్ద తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం సేకరణకు సంబంధించి గ్రామాల వారీగా షెడ్యూల్ ఖరారు చేయాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తహసీల్దార్లను ఆదేశించారు. సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. రైతులకు నష్టం కలుగకుండా మేలు జరిగేలా చూడాలని ఆదేశిం చారు. ధాన్యం సేకరణలో సమస్యలు తలెత్తితే ఆర్డీఓ లు వెళ్లి పరిశీలించా లన్నారు. సమస్యలు తలెత్తితే సంబంధిత ఎఫ్పిఓ పై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, సర్వే శాఖ సహాయ సంచాలకులు ప్రభాకర్, రెవెన్యూ డివిజనల్ బి. శాంతి, సీతారామమూర్తి, కలెక్టరేట్ ఏవో రాజేశ్వరరావు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో డిజిటల్ విప్లవం : ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-రణస్థలం : విద్యార్థులకు ట్యాబ్‌లు అందించడంతో విద్యావిధానంలో డిజిటల్ విప్లవం తీసుకు వచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. రణస్థలం మండలం కొండములగాం గ్రామంలో కొండములగాం మోడల్ స్కూల్‌లో 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు బైజుస్ కంటెంట్‌తో కూడిన95 ట్యాబులును ఎచ్చెర్ల ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని, విద్యార్థులకు తలరాతలు మారాలంటే చదువు అనే ఓకే ఆస్తి ద్వారా మారుతుందని ఆలోచన చేసిన ముఖ్యమంత్రి విద్యార్థులు మరింత మెరుగ్గా చదువుకునేందుకు ట్యాబులు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థులు భవిష్యత్తును తీర్చిదిద్దేలా వైసీపీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రణస్థలం మండలం జడ్పీటీసీ టొంపల సీతారాం,వైస్ ఎంపీపీలు రాయపురెడ్డి బుజ్జి, మైలపల్లి కామరాజు, త్రినాధరావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పొట్నూరు శ్రీధర్, మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ టేకి బ్రహ్మజి, కొండములగాం, టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

దళారుల పాలవ్వద్దు....

ధాన్యం కొనుగోలుపై పిఏసీఎస్ చైర్మన్ చింతాడ

విశాలాంధ్ర-కొత్తూరు : ధాన్యం కొనుగోలులో రైతులు దళారుల పాలవ్వద్దు రైతు భరోసా కేంద్రాల ద్వారా అమ్ముకోవాలని కొత్తూరు పీఏసీఎస్ చైర్మన్ చింతాడా సూర్యనారాయణ అన్నారు, బుధవారం ఆయన ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడారు, ప్రభుత్వం 80కేజీలు ఒక బస్తా గా నిర్ణయించి మద్దత్తు ధర గా 1532 రూపాయిలు చెల్లిస్తుంది, దీనికి తొడుగా ట్రవిలింగ్, ఇతర ఖర్చులు క్రింద.. బస్తాకు.. మరో 50 రూపాయి లను రైతులకు చెల్లిస్తుంది అని చైర్మన్ చింతాడా తెలిపారు. కొందరు మిల్లర్లు బస్తా కు అదనంగా రెండు నుండి మూడు కేజీలు ధాన్యం రైతులు నుండి డిమాండ్ చేస్తున్నట్లు రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారు, ఇలా ఏ మిల్లర్ లేదా దళారి అడిగినా తహశీల్దార్‌కు గాని తమ పరిధిలోని గ్రామ సచివాలయంలో రైతులు ఫిర్యాదులు చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర రావాలంటే రైతులు చైతన్యవంతులు కావలసిన అవసరముందని పిఏసీఎస్ చైర్మన్ చింతాడా సూర్యనారాయణ అభిప్రాయం వ్యక్తం చేశారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-మెళియాపుట్టి : సారవకోట ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్, మినీ కార్యకర్తల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సిడిపిఓ కామాక్షి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలియజేసిన ఖాళీల వివరాలు ఇలా ఉన్నాయి. కార్యకర్తల ఖాళీలకు సంబంధించి దాసుపురం1 బిసి డి, పదనాపురం 1 ఎస్టి, సుందరాడ1 ఎస్టి. హెల్పర్లకు సంబంధించి సానిపాలెం 1 బిసి, మాకివలస 1బిసి, మెలియాపుట్టి1 ఓసి, బలదల1 ఓసి, అలాగే మినీ కార్యకర్త ఖాళీలకు సంబంధించి పొగడవెల్లి 1యస్.సి, కొనంగి బీసీ, ఈ యొక్క పోస్టులకు దరఖాస్తులు చేసుకునే వారికి ఎస్సీ బీసీ వారికి పదవ తరగతి అర్హత, ఎస్టీలు ఎనిమిదో తరగతి అర్హత కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా స్థానికంగా ఉండే మహిళ వివాహిత అయ్యుండాలని, అదేవిధంగా కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పదవ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్, రేషన్ కార్డ్ ఇవ్వాలన్నారు. సెలక్షన్ కమిటీ ఎంపిక తుది నిర్ణయమని తెలియజేశారు. తేదీ ఈనెల 28 నుంచి జనవరి 3వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సారవకోట ఐసిడిఎస్ కార్యాలయానికి దరఖాస్తులు అందజేయాలని, తదుపరి ఇంటర్వ్యూ తేదీ తెలియజేయడం జరుగుతుందన్నారు.

పోలీస్‌స్టేషన్ భవనాన్ని జిల్లా ఎస్పీ సందర్శన



విశాలాంధ్ర-కొత్తూరు : కొత్తూరు పోలీస్ స్టేషన్ నూతనంగా నిర్మిస్తున్న నేపథ్యంలో బుధవారం జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక, డిఎస్పి శివా రామిరెడ్డితో కలిసి స్టేషన్ నిర్మాణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇప్పటివరకు స్టేషన్ నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తి అయింది, ఇంకా మిగిలిన పని పూర్తవడానికి ఎంత సమయం పట్టేది మొదలైన అంశాలను హౌసింగ్ బోర్డు అధికారులుతో మాట్లాడి తెలుసుకున్నారు.దాదాపు నిర్మాణ పనులు పూర్తికాక ఇంకా మిగిలిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్మాణానికి సంబంధించి ఏ అవసరం ఉన్న నేరుగా సంప్రదించాలని సంబందిత సిబ్బందికి తెలియజేశారు. వీటిని ఎప్పటికప్పుడు డిఎస్పి, సి ఐ నిరంతరం పర్యవేక్షిస్తూ తొందరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.

రేషన్ కార్డులు పంపిణీ చేసిన వైకాపా నాయకులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మండలం నరసాపురం గ్రామంలో సర్పంచ్ బుక్కభూషణ రెడ్డితోపాటు, జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి మోడీ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా, బుధవారం రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు, వీఆర్వో ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో పెస్ట్ సర్వేలైన్ నిర్వహణ

విశాలాంధ్ర-బూర్జ : మండలంలోని రామన్నపేట, ఆమదాలవలస మండలం చేపేనపేట గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆద్వర్యంలో మినుము పంటలో తెగుళ్లపై పెస్ట్ సర్వేలైన్ నిర్వహించామని యూనిట్ ఇన్చార్జ్ గురువు జనార్ధనరావు తెలిపారు. బుధవారం మినప పంటలకు సర్వే లైన్ చేపట్టి దానివలన పంటలో వివిధ రకాల తెగుళ్లు మరియు పురుగుల యొక్క పరిస్థితిని రైతులకు క్లుప్తంగా వివరించడం జరుగుతుందని చేపేనపేట యూనిట్ మండల యాంకర్ నక్క చిరంజీవరావు అన్నారు. యం.టి కృష్ణ పర్యవేక్షణలో ఈ సర్వే లైన్ చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యల్ టు డిజిటల్ సురేష్ కుమార్, మల్లేశ్వరరావు,కృష్ణవేణి, సూరిబాబు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

మురళిపేట మిల్లు ధాన్యం కొనుగోలుపై తహశీల్దార్ విచారణ

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం మురళి పేటలోనున్న ఒక రైస్ మిల్లు యజమాని రైతులు మిల్లుకు తీసుకువచ్చిన ధాన్యం లోడులు దించకుండా, అదనపు తుకాన్ని అడుగుతున్నారన్న ఒంద్రుజోలకు చెందిన కొందరు రైతులు ఫిర్యాదులపై తహశీల్దార్ బాల బుధవారం మిల్లుకు చేరుకొని వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారు. నిబంధనలు అతిక్రమించి రైతులును ఇబ్బందులు పెట్టద్దు అని మిల్లు యజమానిని హెచ్చరించారు.

కోర్టు ఉద్యోగాలకు 744 మంది హాజరు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : జిల్లాలో వివిధ కోర్టులో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ఆన్లైన్లో పరీక్షలు కొనసాగుతుంది. జిల్లాలో శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం), శ్రీ వేంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల) కేంద్రాల్లో బుధవారం మూడు షిఫ్టుల్లో కలిసి 840 మందికి 744 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈనెల 21న ప్రారంభమైన ఈ పరీక్షలు రెండవ తేదీ వరకు జరుగుతాయి.

నేడు వాహనాల వేలం పాట

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ స్టేషన్ కార్యాలయం పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను ఈ నెల 29వ తేదీ ఉదయం 11గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు పలాస స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ స్టేషన్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు వెయ్యి రూపాయలు రుసుం చెల్లించి పాటలో పాల్గొనాలని తెలిపారు.

విశ్వేశ్వరరావు మృతి పార్టీకి తీరని నష్టం : ఎమ్మెల్సీ దువ్వాడ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మండలం దండుగోపాలపురం గ్రామానికి చెందిన వైకాపా పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు పొందల విశ్వేశ్వరరావు మృతి పార్టీకి తీరని నష్టమని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజక వర్గ ఇన్చార్జ్, దువ్వాడ శ్రీనివాసరావు అన్నారు. విశ్వేశ్వరరావు మృతదేహం వద్దకు వచ్చి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు జిల్లా పరిషత్ చైర్మన్ పిరియ విజలక్ష్మి, ఎంపిపి, జెడ్పిటిసి వైకాపా నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోత మధుసూదనరావు తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షునిగా గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షునిగా క్రిష్టప్పపేట సర్పంచ్, శ్రీకాకుళం నియోజకవర్గం యువ నాయకుడు గొండు శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలో జరిగిన రాష్ట్ర సర్పంచుల సంఘ సమావేశం రాష్ట్ర సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు వై.బి.రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో 13 జిల్లాల సర్పంచులు పార్టీలకు అతీతంగా హాజరయ్యారు. ఈ సమావేశంలో 13 జిల్లాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు, రాష్ట్ర సర్పంచుల సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షునిగా శ్రీకాకుళం నియోజక వర్గం, క్రిష్టప్పపేట యువ సర్పంచ్ గొండు శంకర్ ని నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గొండు శంకర్ మాట్లాడుతూ ఎంతో గురుతరమైన బాధ్యతను అప్పగించినందుకు, రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులకి, రాష్ట్ర సంఘానికి, జిల్లా సర్పంచులకు ధన్యవాదాలు తెలియచేశారు. జిల్లాలో గల సర్పంచులందరినీ కలుపుకొని పార్టీలకు అతీతంగా సర్పంచుల హక్కుల కోసం, నిర్వీర్యం అవుతున్న పంచాయతీ రాజ్ వ్యవస్థను పటిష్టం చేయడానికి రాష్ట్ర సంఘం ఆదేశానుసారం శక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలియచేశారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధన కోసం, అధికార వికేంద్రీకరణ, స్థానిక స్వపరిపాలన, స్వయం పోషకత్వాలను సాధించేందుకు సర్పంచులందరినీ ఏకత్రతిమీద నడిపించేందుకు కృషిచేస్తానని తెలియ చేసారు. జిల్లాకు వచ్చిన వెంటనే జిల్లా సర్పంచుల సమావేశం ఏర్పాటు చేసి అందరి మనోభావాలకు అనుగుణంగా జిల్లా కమిటీని, నియోజకవర్గాలవారీగా కమిటీలను ఏర్పాటు చేస్తానని తన ఈ నూతన భాధ్యతలకు జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, సర్పంచ్‌లు సహకరించాలని కోరారు.

30న తపాలా అదాలత్

అసిస్టెంట్ డైరక్టర్ నాగాదిత్య కుమార్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : విశాఖపట్నం పోస్టల్ రీజయన్ పరిధిలోని తపాలా వినియోగదారుల వ్యక్తిగత ఫిర్యాదులు మరియు సమస్యలు పరిష్కరించుటకు ఈ నెల 30న తపాలా అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోస్ట్ మాస్టర్ జనరల్ కార్యాలయం సహాయ సంచాలకులు డబ్ల్యు.నాగాదిత్య కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన జారీచేసారు. విశాఖపట్నం పోస్ట్ మాస్టర్ జనరల్ కార్యాలయం ఆధ్వర్యంలో డిసెంబర్ 30వ తేది ఉదయం 11.00గం.లకు 108వ తపాలా అదాలత్ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. తపాలా సర్వీసులకు చెందిన ప్రత్యేక, వ్యక్తిగత ఫిర్యాదులు ఈ అదాలత్ నందు చర్చించబడతాయని, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం మరియు తూర్పు గోదావరి జిల్లాల పరిధిలో గల తపాలా వినియోగదారులు తమ ఫిర్యాదులను డిసెంబర్ 29లోగా 108వ తపాలా అదాలత్ అను శీర్షికతో డబ్ల్యు.నాగాదిత్య కుమార్, అసిస్టెంట్ డైరక్టర్, పోస్ట్ మాస్టర్ జనరల్ వారి కార్యాలయం, విశాఖపట్నం 530 017 చిరునామాకు పంపాలని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ 11వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పలాస: దేశంలో పాట్నాలో జరిగే ఫిబ్రవరి 15 నుంచి 20వ తేదీ వరకు జరిగే 11వ జాతీయ సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ సీనియర్ నాయకులు కామ్రేడ్ మద్దిల మల్లేశ్వరరవు, శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తామాడ సన్యాసిరావులు అన్నారు. బుధవారం బొడ్డపాడులో 11వ జాతీయ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ లౌకిక ప్రజాస్వామ్యంను కాపాడాలని, రోజురోజుకు సంపన్నులు జాబితా పెరుగుతోందని, సామాన్య ప్రజలు మరింతగా దిగజారుతున్న పట్టించుకోని ప్రభుత్వాలు పాలన చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా లిడింగ్ కమిటీ సభ్యులు రామారావు, మద్దిల దుశ్యంత్, అప్పారావు, కామేశ్వరరావు, అప్పయ్య, నాగేశ్వరరావు, శ్రీను, ఈశ్వరమ్మలు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలి

విశాలాంధ్ర-మందస: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్.నర్సింగరావు అన్నారు. సిఐటియు రాష్ట్ర మహాసభలు సందర్భంగా కార్మిక చైతన్య బస్ యాత్ర బుధవారం మందసకు చేరుకుంది. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధురాలు వీరగున్నమ్మ ఆయన పూలమాలలు వేసి నివాళు అర్పించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నడూ లేని విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గంపై దాడి చేస్తున్నాయని అన్నారు. కార్మికుల పిఎఫ్, ఇఎస్ఐ లాంటి ప్రభుత్వ సంస్థలన్నీ నిర్వీర్యం చేశాయని అన్నారు. 44 కార్మిక చట్టాల్లో 15 చట్టాలు రద్దు చేశారని, 29 కార్మిక చట్టాలను యాజమానులకు అనుకూలంగా 4 లేబరు కోడ్స్‌గా మార్చి సమ్మెలు చేయకుండా అడ్డు పెట్టారని అన్నారు. కార్యక్రమంలో డి.గోవింద రావు, సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వర రావు, కె.నాగమణి, అల్లు మహాలక్ష్మి, ఎన్.గణపతి, కె.మోహనరావులు పాల్గొన్నారు.

విద్య వైద్యం ప్రభుత్వానికి రెండు కళ్ళు

-సామాన్యుడికి అందుబాటులో సర్కారు వైద్యం
-ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



విశాలాంధ్ర-ఆమదాలవలస : విద్య వైద్యం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రెండు కళ్ళు లాంటివి అని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. దూసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తోగరాం, అక్కులపేట మరియు దూసి ప్రాథమిక ఆసుపత్రుల అభివృద్ధి కమిటీ సమావేశంలో అధ్యక్షుని హోదాలో స్పీకర్ తమ్మినేని సీతారాం పాల్గొన్నారు. ఓ పి సంఖ్య ఎలా ఉందని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న సేవలను మరియు సరిపడా మందులు ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కారీ వైద్య సేవలు సామాన్యుడికి అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని దానికి అనుగుణంగా వైద్య సిబ్బంది పనిచే యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డి ఎం హెచ్ ఓ అనురాధ ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్ మూర్తి జడ్పిటిసి బెండి గోవిందరావు, పి ఎ సి ఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, గురుగుబెల్లి నీలారావు, పొన్నాడ రాము, కనుగుల కిషోర్, బెండి జయరాం తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మరియు వైద్యులు బాలచందర్, స్రవంతి, మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.

బేతాళపురంకి ఎలక్రికల్ పనులు చేపట్టండి

ఎస్ఈని కోరిన ఎంపీ రామ్మోహన్నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మందస మండలంలోని బేతాళపురం గ్రామానికి ఎంపీ నిదులులో ఎలక్రికల్ పనులు చేపట్లాలని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడు ఎలక్రికల్ ఎస్ ఈ ని కోరారు. శ్రీకాకుళం పట్టణంలో విద్యుత్ శాఖ ఎస్ఈ ని బుధవారం కలిసిన పలాస నియోజవర్గం మందస మండలం బేతాళపురం గ్రామంనకు ఎలక్ట్రికల్స్ లైన్ కోసం ఎంపీ నిధులు మంజూరు చెయ్యడం జరిగిందని వెంటనే ఈ పనులను పూర్తి చెయ్యాలని ఎంపీ ఎస్ఈని కోరారు.

శివానిలో వైద్య శిబిరం

విశాలాంధ్ర- ఎచ్చెర్ల : శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం) లో జెమ్స్ మెడికల్ కళాశాల వైద్యుల పరివేక్షణలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ వై చరిత పర్యవేక్షణలో జనరల్ పరీక్షలతో పాటు బిపి, ముక్కు, చెవి, గొంతు సంబంధిత వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లీగ్ మ్యాచ్‌లో బిఆర్ఏయు జట్టు గెలుపు



విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మహాత్మా గాంధీ యూనివర్సిటీ (కేరళ) లో ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు సౌత్ జోన్ అంతర్వర్సిటీ మహిళా విభాగంలో వాలీబాల్ క్రీడా పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీల్లో పాల్గొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ జట్టు వెటర్నరీ అండ్ యానిమల్ సైన్స్ యూనివర్సిటీ (తిరుచూరు, కేరళ) జట్టు పై 3-0 స్కోర్ తో గెలుపొందిందని పీడీలు డాక్టర్ ఎం శ్రీనివాసరావు, డాక్టర్ ఏ భాస్కర్ తెలిపారు. ఈ జట్టుకు కోచ్‌గా హరికృష్ణ వ్యవహరిస్తున్నారు. వెంకట్రావు స్పోర్ట్స్ డీన్ ప్రొఫెసర్ పీలా సుజాత అభినందించారు.

సత్యసాయి మందిరంలో నారాయణ సేవకు లక్ష విరాళం

విశాలాంధ్ర-కవిటి : శ్రీకాకుళం పెద్ద మందిరం శ్రీ సత్యసాయి మందిరంలో నిర్వహిస్తున్న జాతీయ నారాయణ సేవకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ జన్మదిన సందర్భంగా లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం శ్రీ సత్య సాయి మందిరం కన్వీనర్‌కు లక్ష రూపాయలు విరాళాన్ని చెక్కు ద్వారా అందజేశారు. బుధవారం తన జన్మదిన సందర్భంగా శ్రీకాకుళం శ్రీ సత్య సాయి మందిరం కు నిత్య అన్నదానం కార్యక్రమంలో భాగంగా లక్ష రూపాయలు విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి మందిరం సభ్యులు విజయ సాయిరాజ్‌కు సత్యసాయి బాబా ఫోటో అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

మాజీ ఎమ్మెల్యే కృష్ణమూర్తిని గౌతు శివాజి పరామర్శ

విశాలాంధ్ర-పలాస : పలాస మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే దువ్వాడ నాగవళి కృష్ణమూర్తి నాయుడులను మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ బుధవారం లక్ష్మీపురం గ్రామానికి వెళ్లి పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే నాగవళి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శివాజీ ఆమెను పరామర్శి అనారోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అవసరమైతే తమకు సమాచారం ఇవ్వాలని, తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు విఠల్, శ్రీహర్ష, రుద్రయ్య, సంతోష్, రాజు, చిట్టి, ప్రసాద్, సింహాచలం, యాదగిరి, నవీన్, వాసు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : భారత జాతీయ కళలు సంస్కృతి వారసత్వ సంస్థ ,(ఇంటాక్)న్యూఢిల్లీ వారి సూచనల మేరకు శ్రీకాకుళం పట్టణ పరిధిలో గల పాఠశాలల విద్యార్థులకు, వైవిధ్య వారసత్వ వంటకాలు ప్రధాన అంశంగా ఖానా ఖజానా పేరుతొ చిత్రలేఖనం మరియు వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు ఇంటాక్ శ్రీకాకుళం చాప్టర్ తరపున నూక సన్యాసి రావు కన్వీనర్ ,నటుకుల మోహన్ సహ కన్వీనర్, వావిలపల్లి జగన్నాధ నాయుడు అదనపు కన్వీనర్ లు వ బుధవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీ ఇంటాక్ వారు పోటీలకు సంబంధించి పంపిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ పోటీలను 7,8,9 తరగతుల విద్యార్థులకు జనవరి 22 వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు శ్రీకాకుళం పురుషోత్తం నగర్ కాలనీలో గల న్యూ సెంట్రల్ స్కూల్ లో నిర్వహిస్తారు . చిత్ర లేఖనం పోటీలకు రెండున్నర గంటలు ,వ్యాస రచన పోటీలకు అరగంట కేటాయించ బడుతుంది. ప్రతి పాఠశాల నుండి పదిమంది విద్యార్థులను పంపవచ్చు. విద్యార్థుల పేర్లను, ప్రధానోపాధ్యాయుల ధృవీకరణతో జనవరి 6వ తేదీలోగా పీ.శ్రీకాంత్, డైరెక్టర్, న్యూసెంట్రల్ స్కూల్, పురుషోత్తంనగర్ కాలనీ, శ్రీకాకుళం వారికి పంపాలని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులు అందరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఇవ్వబడతాయి. విజేతల ఎంపిక కోసం, ఎంట్రీలు అన్ని ఇంటాక్ న్యూఢిల్లీ వారికి పంపిస్తామని,వారు ప్రాంతీయంగా వందమందిని విజేతలుగా ప్రకటిస్తారని ,విజేతలను జాతీయ స్థాయి పోటీలకు న్యూఢిల్లీ పంపుతామన్నారు. ఇతర వివరాలకు వావిలపల్లి జగన్నాథ నాయుడు 9441085895 అదనపు కన్వీనర్ ఇంటాక్ మరియు శ్రీకాంత్ 9493085703 లను సంప్రదించవచ్చు అన్నారు. పోటీలకు అవసరమగు సామాగ్రిని అభర్ధులే తెచ్చుకోవాలని, డ్రాయింగ్ షీటు ,తెల్ల కాగితాలను ఇంటాక్ సమకూరుస్తుందని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనుటకు ప్రయివేటు,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అర్హులన్నారు.

సచివాలయ వ్యవస్థ ద్వారా అదృశ్యమైన అవినీతి

-పెన్షన్లు తొలగింపు పై అనవసర ప్రచారం తగదు
-వైసీపీ యువజన విభాగవ నేత తమ్మినేని వెంకట చిరంజీవి నాగ్

విశాలాంధ్ర-ఆమదాలవలస : వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి అట్టడుగు వర్గాల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా పాలన సాగిస్తు న్నారని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వెంకట చిరంజీవి నాగ్ పేర్కొన్నారు. బుధవారం తన నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. సంక్షేమ పథకాలను అసలైన లబ్దిదారులకు చేరవేసే అంతిమ ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిజమైన అర్హులను గుర్తించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. కొంతమంది అర్హత లేకపోయినా పెన్షన్లను పొందుతున్న విషయాన్ని గుర్తించటం జరిగిందన్నారు. వీరి వలన నిజమైన అర్హత కలిగిన వ్యక్తులు పెన్షన్లకు దూరమయ్యా రన్నారు. అర్హత లేకపోయినా పింఛన్లు పొందుతున్న వారికి నోటీసులను జారీ చేయడం జరిగిందన్నారు. 20 రోజుల్లో అర్హతకు సంబంధించిన వివరాలు గ్రామ సచివాలయాలకు అందించాలని నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలిపారు. వీరికి మాత్రమే తాత్కాలికంగా పింఛన్ల ముంజూ రును నిలుపుదల చేసినట్లు వెల్లడించారు. ఇటు వంటి వారిని పెన్షనర్ల జాబితా నుండి తొలగించ లేదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా గత మూడున్నర ఎళ్లలో 65 లక్షల మందికి పింఛన్లను అందిస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ల మంజూరిలో వాలంటీర్ల వ్యవస్థ ద్వారా నిష్పక్షపాతంగా అర్హులైన వారికి అందించటం జరుగుతుందన్నారు. పెన్షన్ల అందచేతలో నిజాయితీతో పారదర్శకంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. ప్రతి నెల మొదటి వారం లోనే అర్హులైన వారి ఇంటి గడపకే పెన్షన్లను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసిపి సర్కార్ కు చెందుతుందన్నారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ దీనిని రాజకీయం చేయడం తగదన్నారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలు నిర్దేశించిన వారికే పెన్షన్లను అందించే వారిని తెలిపారు. వీరిలో చాలామంది అర్హత లేకపో యినప్పటికీ, పెన్షన్లను అందిస్తూ ఒక రకమైన దోపిడీకి పాల్పడే వారిని అన్నారు. ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలో ముడి పెడుతూ ప్రజలను గందరగోళంలోకి నెట్టడం సరికాదన్నారు. పెన్షన్ల అంశంపై ప్రజలను తప్పుదారి పట్టించేలా వ్యవహరించడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహ రించాలని ఆయన కోరారు. అల్లర చిల్లర రాజకీయాలు చేయటం ద్వారా ప్రజాక్షేత్రంలో ప్రజల మధ్య చులకన కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి రమేష్ కుమార్, దుంపల శ్యామలరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు పొడుగు శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బడాన సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సంఘం 'ఏ' గ్రేడ్‌లోకి రావాలి : ఏపీఎం కూర్మారావు

విశాలాంధ్ర-ఆమదాలవలస : గ్రామీణ ప్రాంతంలో మహిళలతో ఏర్పాటు చేసిన గ్రామ సంఘాలు, స్వయం శక్తి సంఘాలు మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కూడా పంచ సూత్రాలు పాటిస్తూ 'ఏ' గ్రేడ్ లోనికి వచ్చేటట్లు చేయాలని వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మా రావు సూచించారు. మండల మహిళా సమాఖ్యలో అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన సిబ్బంది సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ప్రతి సంఘం క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం ,మీటింగు జరుగుతున్నప్పుడే అందరి సమక్షంలో లావాదేవీలు జరపడం పొదుపులు అప్పులు కట్టుకోవడం, పుస్తక నిర్వహణ సక్రమంగా ఉండాలని తెలిపారు . సంఘం సమావేశంలోనే తన సొంత నిధుల నుంచి అవసరమైన సభ్యురాలకు (ఇంటర్నల్ లెండింగ్) పొదుపు అప్పులు ఇచ్చుకోవాలని, తిరిగి వాయిదాల ప్రకారం సంఘం ఖాతాకు తిరిగి జమ చేయించుకోవాలని తెలిపారు. సొంత నిధులు వాడుకున్న తరువాత అవసరం మేరకు గ్రామ సంఘం ద్వారా శ్రీనిధి రుణాలను వినియోగించు కోవాలని సూచించారు. సంఘంలో ఏ ఒక్కరు అప్పు కట్టకపోయినా సంఘం మొత్తం బాధ్యత వహించవలసి ఉంటుంది అని సభ్యులందరికీ అవగాహన కల్పించా లని అని సూచించారు. ఇలా పంచసూత్రాలు పాటించిన సంఘాలకు మాత్రమే, మీరు నెలవారి చేసిన మొబైల్ బుక్ కీపింగ్ ఆధారంగానే గ్రేడింగ్ నిర్ణయించ బడుతున్నట్లు వివరించారు. ఇంటర్నల్ లెండింగ్ జరగని సంఘాలకు గ్రేడింగులో మార్కులు రాక, వెనుకబడు తున్నట్లు తెలిపారు. కాబట్టి సిబ్బంది అందరూ మీ పరిధిలోగల అన్ని సంఘాలకు కమ్యూనిటీ ఆడిట్ సిఆర్పి లతో ఆడిట్ చేయించి, అన్ని సంఘాలు కూడా ముందుగా తమ సొంత నిధులను సభ్యుల అవసరం మేరకు సక్రమముగా వినియోగించుకొని 'ఏ' గ్రేడ్‌లోనికి రావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు రేణుక, వేనమ్మ, అకౌంటెంట్ కళ్యాణి, క్లస్టర్ కోఆర్డినేటర్లతోపాటు వివో ఏలు అంతా పాల్గొన్నారు.

నవరత్నాలు అర్హులందరికీ అందాలి

విశాలాంధ్ర-సోంపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల సంక్షేమ పథకాలు అర్హత గల ప్రతి లబ్దిదారునికి అందేందుకు కృషి చేయాలని సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లుకు ఇచ్ఛాపురం నియోజకవర్గం వైకాపా కన్వీనర్ పిరియా సాయిరాజ్ పిలుపునిచ్చారు. సోంపేట మండలంలో గల అన్ని గ్రామాల నుంచి హాజరైన పార్టీ శ్రేణులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లుతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా సాయిరాజ్ మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలు భారీస్థాయిలో అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే సాధ్యమని అన్నారు. ఈ విధంగా దేశ రాజకీయాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆకట్టుకుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న నాయకుడు వైఎస్ జగన్ అని అన్నారు. ప్రజాసంక్షేమమే పరమావధిగా ప్రతి కుటుంబానికి మేలు చేయాలన్న తలంపుతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటిసి తడక యశోద, మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, తడక జోగారావు, బుద్దాన శ్రీకృష్ణ, పొడుగు కామేష్, ఉగ్రిపల్లి తిరుపతిరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఐతమ్‌లో 'నూతన' పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-టెక్కలి : ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల బేసిక్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ శాంతికుమార్ నూతనంగా రచించిన 'డిస్ క్రీట్ మేథమెటిక్స్' అనే పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు బుధవారం ఆవిష్కరించారు. ప్రస్తుతం కంప్యూటర్ సైన్స్ రంగంలో అత్యధిక ప్రాధాన్యత సంతరించుకున్న కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్, బిగ్ డేటా ఎనాలసిస్, సైబర్ సెక్యూరిటీస్, డేటా సైన్స్‌తో పాటు పలు నూతన పరిశోధనలు చేసే విద్యార్థులకు, అధ్యాపకులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగ పడుతుందని ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ పుస్తకావిష్కరణలో డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావుతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆర్ అండ్ డి డాక్టర్ కె.బి.మధుసాహు, డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ డి. ఆజాద్, డీన్ ఫిన్సింగ్ స్కూల్ డాక్టర్ డి.విష్ణుమూర్తి , పుస్తక రచయిత డాక్టర్ ఆర్. శాంతికుమార్, అసోసియేట్ డీన్లు డాక్టర్ ఎం.జయమన్మదరావు, డాక్టర్ డి.యుగంధర్, డాక్టర్ జి.వాసంతీ, డాక్టర్ ఎం. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచయిత డాక్టర్ ఆర్. శాంతికుమార్ కృషికి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

ఉపాధ్యాయ పోస్టుల బ్లాకింగ్‌తో విద్యా ప్రమాణాల పతనం - ఏపీటీఎఫ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రీ హైస్కూల్స్' లో పెద్ద ఎత్తున స్కూల్ అసిస్టెంటు పోస్టులు బ్లాక్ చేస్తుండటం పట్ల శ్రీకాకుళం జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మజ్జి మదన్ మోహన్, బల్ల సుభాష్ బాబు ఆందోళన వ్యక్తం చేసారు. ఉపాధ్యాయ బదిలీలు, రీ అపోషన్ మెంట్ సందర్భంగా జిల్లా విద్యాశాఖ విడుదల చేస్తున్న వేకెన్సీ జాబితాలు పరిశీలిస్తే ఈ విషయం అర్ధం అవుతుందని అన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వివిధ మండలాల్లో ప్రీ హైస్కూల్స్ ప్రధాన సబ్జెక్టులైన గణితం, ఆంగ్లం స్కూల్ అసిస్టెంటు పోస్టులు బ్లాక్ చేసారని వారు ఆరోపించారు. 3,4,5 తరగతులకు కూడా సబ్జెక్టు టీచర్లతో బోధన చేయిస్తామని చెప్తూ వచ్చిన ప్రభుత్వం ఆచరణలో అందుకు భిన్నంగా వ్యవహరించడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేసారు. 98 లోపు విద్యార్థు లుంటే ప్రాథమికోన్నత పాఠశాలల్లో బోధనను ఇప్పటికే సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు లకు వదిలేసిన ప్రభుత్వం, తాజాగా అధిక సంఖ్యలో విద్యార్థులు ఉండే ప్రీ హైస్కూల్స్ స్కూల్ అసిస్టెంటు చొప్పున బ్లాక్ చేస్తుండటంతో విద్యా ప్రమాణాల పతనానికి దారితీసే ప్రమాదముందన్నారు. సబ్జెక్టు టీచర్లు లేకపోతే విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు చూసే ప్రమాదముందనీ వారు ఆందోళన వ్యక్తం చేసారు. ఉన్నత పాఠశాలలకు సబ్జెక్టు టీచర్లను తగిన సుఖ్యలో కేటాయించడం మంచిదే అయినప్పటికీ, ప్రీ హైస్కూల్స్ పట్ల అశ్రద్ధ చూపన్ని (బ్లాక్ చేయడాన్ని) ఏపీటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తోంది. డి ఎస్ సి ద్వారా ఉపాధ్యాలను పోస్టులు భర్తీ చేసే వరకు ప్రీ హైస్కూల్స్ లో సబ్జెక్ట్ టీచర్ల స్థానంతో కనీసం అగినెస్ట్ ఎస్ జి టి పోస్టులను కేటాయించాలని డిమాండ్ చేసారు.

బాధిత కుటుంబానికి అండగా జనసేన

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బి గొనపపుట్టుగ గ్రామానికి చెందిన మల్లార్పు మోహనరావు అనే వ్యక్తి వృత్తి రిత్యా భువనేశ్వర్ వెళ్లి తిరిగి వస్తుండగా రైలు ప్రమాదంలో తన రెండు కాళ్ళు కోల్పోయారు. ఆ కుటుంబానికి అండగా జనసేన పార్టీ వుంటుందని ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన నాయకులు లోళ్ల రాజేష్ హామీ ఇచ్చారు. విషయం తెలుసుకున్న వెంటనే ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన నాయకులు లోళ్ల రాజేష్ బాధితుని ఇంటికి వెళ్లి పరిస్థితి తెలుసుకొని తక్షణ సహాయం కింద నెలకి సరి పడిన నిత్యావసర వస్తువులతో పాటు 2 వేలు రూపాయలు తక్షణ సహాయంగా అందజేశారు. భవిష్యత్ లో ఏ సహాయం కావాలన్న తనకు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జాయింట్ సెక్రటరీ బైపల్లి ఈశ్వరరావు, జనసైనికులు పాల్గొన్నారు.

దళారీ వ్యవస్థకు స్వస్తి పలికిన 'వైసిపి' ప్రభుత్వం

వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట : రాష్ట్రంలో దళారీ వ్యవస్థకు వైసిపి ప్రభుత్వం స్వస్తి చెప్పిందని, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యవర్తి లేకుండా, అర్హత కల్గిన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అని జిల్లా వైసిపి అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని సత్యవరం గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని, పథకాలు అందుకుంటున్న లబ్ధిదారుల వద్దకు వెళ్ళి, గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పథకాల గూర్చి వివరిస్తున్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సిఈసి మెంబర్, ధర్మాన పద్మప్రియ, ఎంపిపి, ఆరంగి మురళీధర్, వార్డ్ మెంబర్, ఆరంగి కృష్ణవేణి, వైసిపి నాయకులు, కెసిహెచ్‌బి.గుప్తా, సురంగి నర్సింగరావు, బొబ్బాది ఈశ్వరరావు, బార్ల వేణుగోపాలరావు, సతివాడ రామినాయుడు, సవర శైలజ, ఇప్పిలి నీలంరాజు, ముద్దుబాబు తదితరులు పాల్గొన్నారు.